# గోవు మాలక్ష్మికి కోటిదణ్ణాలు



"మీరు ఏ సంగతీ చెప్పండి సార్! రేపులారీ బయల్దేరుతుంది." అన్నాడు రంగయ్య. ఆ మాటలలో వినయం అభ్యర్థన వున్నాయేగాని. వాటి మాటున "ఏదో ఒకటి త్వరగా తేల్చెయ్యండి! ఎన్నాళ్ళిలా నాన్చుతారు? మా వ్యాపారం దెబ్బతినదూ?" అనే నిష్ఠురత దాగి వున్నట్లు తోచింది డాక్టర్ రామారావుకు.

విశాలమైన ఆ రూంలో సన్‌గ్లాస్ టేబిల్ కవతలగా డాక్టర్ రామారావు రివాల్వింగ్ చేర్‌లో కూర్చొని వున్నాడు. టేబిల్ కిటువేపు పురానా రోగులు, వారి ఇలాకా పెద్దలూ కూర్చోవటానికి వేసి వున్న గోద్రేజ్ చేర్స్‌లో, రంగయ్య కూర్చొని వున్నాడు. గదిలో మరెవ్వరూ లేరు. రంగయ్య రంగయ్యలా కాక పెనుభూతంలా కనిపించాడాక్షణంలో రామారావు కళ్ళకి.

"మరోసారి ఆలోచించుకోండి సార్. ఇంతకంటె పెచ్చురేటు వస్తుందని ఎవరేనా కిట్టని వాళ్ళు చెప్పారాసార్? అవన్నీ గాలి కబుర్లండీ, కాదూ కూడదంటే మొత్తం మీద మరో ఐదు వందలు ఇస్తాను. ఇకపైన పెట్టలేను పైసాకూడా," ఫక్తు "గొడ్ల బేరగాడి" లామారిపోయాడు రంగయ్య. రామారావుకు తగని కోపంవచ్చింది.

"నీ బోడి ఐదువందల కోసం కాదోయ్! అసలు అమ్మాల్సిన అవసరం ఏమిటాని ఆలోచిస్తున్నాను." అన్నాడు.

రంగయ్య తెల్లబోయాడు, మొదటికే మోసం వచ్చేలా వుందని పించింది నవ్వుతూ అన్నాడు "అదేమిటి బాబూ ఇంత దూరం లారీ కూడా మాట్లాడుకుని వచ్చాక, ఇప్పుడు కాదంటే నాగతేమిటి?" పిలవని పేరంటంలా గదిలోకి దూసుకు వచ్చాడు ఆంజనేయులు. "అట్లాకాదని ఎందుకంటాడు లేవయ్యా రంగయ్యా! అనుకున్న ప్రకారం రేపు లారీ కెక్కిస్తాం... పద పద!" అన్నాడు అన్నగారికేసి ఓ చూపు చూసిన ట్టేచూచి, రంగయ్యను బయటకు పిల్చుకెళ్తూ, ఆ క్షణంలో రామారావు కాళ్ళలో ఎగసిన నిప్పురవ్వలు, తమ్ముణ్ణి భస్మం చేసేవేగానీ, బయట కెళ్ళిపోయాడు ఆంజనేయులు తెలివిగా.

కాంపౌండర్ లోపలికి వచ్చాడు. "చాలా మంది పేషెంట్లు వచ్చారుసార్!" అన్నాడు.

"వరసగా పంపించు."

ఒకో పేషెంటును పరీక్ష చేస్తున్నాడు. రూం నిండా పేషెంట్లు, వారికిలా బంధువులు రావటం పోవటం రద్దీగా వుంది. ఎలా పరుగెత్తుకు వచ్చిందో, "క్కొక్కొ క్కొక్కొ క్కొక్కొ" అంటూ పెద్దకోడి పుంజు మనుషుల మధ్య నుంచి దూకుతూ రామారావు కూర్చొని వున్న కుర్చీ వెనక్కివచ్చి నక్కింది. వెనకాత, డిస్పెన్సరీ పక్కనుండే కోళ్ళ ఫారం కాపలా కుర్రాడు గదిలోకి పరిగెత్తుకు వచ్చాడు.

"దొంగ సచ్చినకోడి ఇట్టాపరిగెత్తింది సార్.. హోటల్ వాళ్ళు కాచుకునివున్నారు.. అబ్బాయ్! నువ్వటురా! అయ్యా నువ్విటురా.. డాక్టరు బాబు కుర్చీ వెనకాల నక్కింది దొంగముండా...! పట్టుకో... పట్టుకో," ఉత్సాహంగా కొందరు అటు ఇటు అడ్డు వచ్చారు టేబిల్‌కు, కోడి ఎగిరి పారిపోబో యింది. దాని కళ్ళలో మృత్యు భయం.. అవతల కిటికీ, ఇవతల మనుషులూ, టేబిలు..! డాక్టరువేపు అది చూసిన చూపుకు అతగాడి గుండె ద్రవించి పోయింది..అతగాడి కాళ్ళమధ్యకు వచ్చి ఒదిగి కూర్చొంది కోడి.. "ఆదీ! చిక్కావులే," అంటూ దాని కాళ్ళు రెండూ దొరకబుచ్చుక ఇవతలికి లాగాడు.. ఈ సారి అది అరపలేదు..మృత్యువు కోరలు దిగబడి నట్లే భావించిందో ఏమో, వాడి చేతు లలో ఇమిడిపోయింది..

అవును...రేపు ఇలాగే చూస్తాయి తనవేపు లారీలోకి ఎక్కిస్తుంటే... రామారావు తల తిరుగుతున్నట్లుంది..

"జస్టెమినిట్" అంటూ లేచాడు. మేడ మీద తమ ఇంట్లోకి వెళ్ళి కాఫీ తాగి వస్తాడు అలా అలసిపోయిన టైంలో, నర్స్ రూంలో మిగిలివున్న ఒకరిద్దరు పేషెంట్లకి

"కూర్చోండి డాక్టరుగారు మళ్ళీవస్తారు." అని చెప్పి కూర్చోబెడుతోంది.

మేడమీది కొచ్చాడు. హాల్లో సోఫాలో కాళ్ళు బారజాపుకుని కూర్చొనివుంది ఆంజ నేయులు భార్య వెంకమ్మ, బావగారు రావటం చూచి సోఫాలోంచి లేచినిల్చుని పక్క గదిలోకి వెళ్ళింది. ఝడుసుకున్నట్లు చూశాడు రామారావు మరదలి వేపు! సవరం పెట్టి వేసిన వాలుజడ బారెడు పొడుగున వేళాడు తోంది వెనకాల! బాప్‌రే? ఈమె ఎలా మారి

పవని నిర్మల ప్రభావతి

పోతోంది? అనుకున్నాడు. ముగ్గురు పెరిగిన బిడ్డలున్న ఈమె, మొన్నటి వరకూ పల్లెటూరిలోవుండి, చక్కగా జడచుట్టగా అల్లుకుంటుండిన ఈమె, బస్తీకిచేరిన ఈ ముగ్గు నెలల్లోగా నలభై రకాల హెయిర్ స్టైల్స్ అనుకరిస్తోంది.. ఇంతక్రితం పల్లెటూరికి తను వెళ్ళినా, ఆమె, భర్తా పిల్లలు వచ్చినా "అది అట్టాగైంది బావా! ఇది ఇట్టా జరిగింది బావా!" అని అరమరికలేకుండా కబుర్లు చెబుతుండేది. "అలాగామ్మా వెంకమ్మా?" అనేవాడుతను. ఇప్పుడీ నాలుగు నెలల్లో ఆమె వేష భాషల్లో మార్పు వచ్చింది. ప్రవర్తనలోనూ మార్పు వచ్చింది. ఎవరో కొత్త మనిషికి మల్లే తప్పుకోవటం, ఓరగా చూడటం, పట్టి పట్టి మాట్లాడటం చేస్తోంది. ఏమిటీ వికృతం?

"కాఫీ కలుపుకొస్తానుండు మామా!" అంది భార్య ఆదిలక్ష్మి, భర్తరాక గమనించి, వంటింట్లో నుంచి హాల్లోకివస్తూ.

దూరపు చుట్టరికం, మేనమామ వరసే తను. అప్పుడెలా పల్లెటూరి తరహాలో వుండేదో, ఇప్పుడూ అలాగే వుంటుంది... "తీసుకురా!" అన్నాడు సోఫాలో రిలాక్స్ అవుతూ.

"ఆవుల్ని లారీలో ఎక్కించటానికి ఆంజనేయులు వెళుతానన్నాడు రేపొద్దున మన వూరికి, పిల్లేదవి పోట్లాట వేసుకుంది అందాక వెంకమ్మ, రేపు వాళ్ళు. వాళ్ళ పిల్లలు కలసి సినిమాకు వెళ్ళాలను కున్నారట ఉదయం ఆటకి. రెండోవాడి పుట్టినరోజుకదా?" అంది కాఫీ కప్పు అందిస్తూ గుసగుసగా..

ఇక ఆవుల్ని లారీలో ఎక్కించే బాధ్యత తనదని నిర్దేశించటమన్నమాట! రామారావు నిట్టూర్చాడు. పరిసరాల నాగరికంగానీ ఇలాటి మనుషుల మనసులు నాగరికంగా మారవు ఏనాటికీ, అనిపించింది.


"సర్లే, నువ్వెళ్ళరా! నాకేమిటో అలసటగా వుంది" అన్నాడు మెల్లిగా. ఆమె నవ్వింది, ఆ నవ్వులో "ఇంత దిగులేమిటి?" అనే హేళన లేదు. అతగాడి బాధ నంచేసుకున్నట్లు సానుభూతి నిండిననవ్వు, ఆ నవ్వులోనే అంగీకారం తెలిపింది.


కాఫీ తాగి, సోఫాలోరిలాక్స్ అయ్యాడు, గతమంతా గిర్రునతిరుగుతోంది.

పల్లెటూరిలో పాడి పంట, వ్యవసాయం చూచుకుంటూ హాయిగావున్న కుటుంబం రాఘవయ్యది. పెద్ద కొడుకు కృష్ణయ్య సేద్యం చూచుకునేవాడు. రెండవ వాడు రామయ్య బళ్ళోకి వెళ్ళేవాడు మూడోవాడు ఆంజనేయులు పాడేక్కేవాడు, అప్పుడే రాఘవయ్య భార్య శేషమ్మ హఠాత్తుగా పాము కరచి చనిపోయింది, రాఘవయ్యను మళ్ళీ పెళ్ళి చేసుకోమని బంధువులందరూ సలహా ఇచ్చారు. రాఘవయ్య ససేమిరా ఒప్పుకోలేదు. పిల్లల పెంపకం దృష్ట్యా కృష్ణయ్యకు పెళ్ళిచేశాడు మరో ఏడాది ఆగి, కృష్ణయ్య భార్య మహలక్ష్మి నిజంగా మహాలక్ష్మిలా వచ్చిందా ఇంటికి, పధ్నాలుగేళ్ళుండిన మహలక్ష్మి, రామయ్యకి, ఆంజనేయులుకి స్నానాలు చేయించేది, బట్టలు తొడిగి బడికి పంపేది, ఇంట్లో వంటావార్పూ, పాడీ, పశువులు చూచుకుని, భర్తకి అన్నీ పన్లు చేసేది. మామగారికి కన్నబిడ్డలా స్నానానికి నీళ్ళుతోడటం, వేళకి అన్నం పెట్టడం లాంటి వన్నీ చూచేది. రామయ్య ఆమెలో, అమ్మను చూచేవాడు. ఆంజనేయులుకి అమ్మ మరపు రాలేదు. తరచూ మారాం చేసేవాడు మహలక్ష్మి ఎత్తుకుని, పశువుల చుట్టూరా తిప్పుతూ, అన్నం తినిపించేది.

ఆమె వచ్చేసరికి మూడు ఆవులుండేవి. "ఆవులంటే ఏమిటో రాముడూ అవిగో మాలక్ష్మిలా నాయనా! మనం వాటి నెంత భక్తిగా మేపుకుంటామో! అవి మన కంత కంతా, పాడీ, భుక్తీ, ముక్తీ ఇస్తాయిరా!" అనేది. రోజూ ఆమెతోబాటు రామయ్య వాటి తోకలకి మొక్కేవాడు. జీతగాడి వెంట వెళ్ళి వాగులో నీళ్ళతో ఎద్దుల్నీ, ఆవుల్నీ, గేదెల్నీ రుద్దిరుద్ది కడిగేవాడు. ఊరందరి ఆవులూ, ఎద్దులూ, గేదెలూ ఒక రకంగావుంటే తమ పశువులు మాత్రం తెల్లగా నిగనిగలాడుతూ రోజుకోవన్నె తేలేవి. పౌర్ణమి రోజూ, మరే పండగరోజూ, ఆవుల్ని, మహలక్ష్మి నుదుట పసుపు కుంకుమ పెట్టి పూజించేది. ఆంజనేయులికి అమ్మ మరుపురానపుడు ఏడుపు ఆపేవాడుకాదు. ఏం పెట్టినా తినేవాడుకాడు, మహలక్ష్మిని జుట్టుపీకి, మొహమంతా రక్కి రభస చేసేవాడు. వాడు సరిగా అమ్మ పాలు మరవనప్పుడే అమ్మ చనిపోయింది. ఆ పాలు తాగాలనిపించినప్పుడల్లా ఇట్లా గోల చేసేవాడు.

వదినమ్మనలా వాడు జుట్టుపీకి కొడ్తుంటే






రామయ్యకు కోపం వచ్చేది, "వాణ్ణిలా ఇవు వదినమ్మా! నాలుగు తగిలిస్తే, నోరుమూసుకుంటాడు" అనేవాడు కోపంగా, ఆరిందాలా.

ఆమె నవ్వేది, "కొట్టడం ఏమంత ఘన కార్యంరా రామూడూ! పాపం! వాడికి అమ్మ గుర్తొచ్చింది." అని, ఆంజనేయులుతో "అమ్మ పాలు తాగుతావా అంజీ?" అనేది. ఆ మాట వినగానే వాడు తలూపేవాడు. "రా! ఇస్తా?" అంటూ పశువుల కొట్టంలోకి పిల్చికెళ్ళి, ఆవుదూడని వదిలి, చేపుకున్నాక పెద్ద గ్లాసునిండా ఆవుపాలు తీసి... "ఇవి అమ్మ పాలు, గుమ్మపాలు. మీ అమ్మ ఈ ఆవులో నీ కోసం పాలుంచి వెళ్ళిందిరా నాన్నా! తాగేయ్! చప్పున, నురుగారిపోతే అమ్మ పాలు రుచివుండవు," అనేది.. ఆంజనేయులు ఆశ్చర్యంగా ఓమారు పాలకేసీ, వదినమ్మ కేసీచూచి, గడగడ తాగేసేవాడు తర్వాత మెల్లిగా వాడు అమ్మను మరవటం ప్రారంభించాడు. "గుమ్మపాలు" తాగేవాడు పొద్దున్నా, సాయంత్రం"

ఆ పల్లెటూళ్ళో హైస్కూలు లేదు, ఐదో క్లాసు పాసుకాగానే, బస్తీలో బళ్ళో వేయించింది మహాలక్ష్మి రామయ్యని.

"మనకు చదువెందుకమ్మా! ఏవో నాలుగక్షరాలొచ్చాయి చాలు. వాడూ సేద్యపు పనుల్లో క్రిష్ణయ్యకు సాయం వుంటాడు." అన్నాడు రాఘవయ్య, మహాలక్ష్మి నవ్వింది" సేద్యం పనులు ఎప్పుడయినా, ఎక్కడైనా నేర్చుకుంటాడు. ఈ వయసు దాటిపోతే చదువు వస్తుందా? "అని పట్టుబట్టి చదువుకి పంపేసింది. చదువులో ప్రతిక్లాసూ ఫస్టుగా పాసౌతున్నాడు రామయ్య. మూడావులూ పదేళ్ళలో ముప్పై ఆవులుగా మారాయి. ఆవుల కోసం ప్రత్యేకం ఓ పశువుల కొట్టాం వేయించాడు క్రిష్ణయ్య. ఆంజనేయులు ఆఖరివాడన్న గారం, అమ్మకోసం ఎక్కువగా బెంగపడిన కుర్రాడన్న సానుభూతి, తాను కోరింది సాధించుకోవటం లాటీ మొండితనంతో, వాడికి చదువంటలేదు. బడికిపోయేవాడుకాదు. అక్షరాలు కూడ బలక్కొని చదవగలుగ్గాని, బడి ఎగవేసేవాడు. మహాలక్ష్మి శాయశక్తులా ప్రయత్నించి, చేయగలిగిందిలేక ఊరుకుంది. రామయ్య శలవులకు వచ్చినప్పుడల్లా, ఆవుల్ని, కోడెల్ని, ఆవు పెయ్యల్ని, చూచుకొంటుండేవాడు. గోవు మహాలక్ష్మిలతో కళకళలాడే ఆ పశువుల కొట్టాం అంటే అతగాడికి ఆరోప్రాణం అనిపించేది. అదొక్కటేకోట్ల విలువచేసే ఆస్తి అనిపించేది.


క్రిష్ణయ్యకు, మహాలక్ష్మికీ పిల్లలు పుట్ట లేదు. రాఘవయ్య బాధపడేవాడు. కానీవాళ్ళిద్దరికీ రామయ్య, ఆంజనేయులు తమ పిల్లలెమ్మనుకునేవాళ్ళు. రామయ్య డాక్టర్ పరీక్ష పాసై, బస్తీలో ప్రాక్టీసు పెట్టిన రోజు మహాలక్ష్మి ఆనందానికి అవధుల్లేవు. "మహాలక్ష్మి నర్సింగ్ హోం" అని పేరుపెట్టాడు వదినమ్మ మీద గల భక్తి, గౌరవం, అభిమానం కొద్దీ, డాక్టరు రామారావుగా రూపాంతం చెందాడు.

"బస్తీ అమ్మాయిలు, బోలెడు కట్నకానుకలతో వస్తారుకానీ, రామయ్య; వాళ్ళు యింటినీ, నిన్నూ చక్కగా చూచుకోలేరు. ఎంతకీ చదువులో. షోకులో, నాగరికం చూచుకుంటారు. ఇంటి ఇల్లాలు ఎంత చక్కగా ఇల్లుదిద్దుకుంటే, మగాడికి అంతటి సిరి సంపద వుంటాయంటారు. గోవులాటి ఆది లక్ష్మిని చేసుకో. అది మా చిన్న తాత కూతురిబిడ్డ. నాకు చెల్లెలు వరసౌతుంది. ఎప్పుడేనా బస్తీలో నీఇంటికి నేను మీ అన్న వైద్యం కోసం వచ్చినా ఈ పల్లెటూరి గబ్బిలాయిని బయటకు గెంటండి, పాలరాయి గచ్చు పాడైపోతుంది లేకుంటే...." అనేయ్యేదు. "అంది మహాలక్ష్మి చివరి మాటలంటూ నవ్వింది, ఆమెకళ్ళలో నీళ్ళు నిండాయి.... రామయ్య చిన్నబుచ్చుకున్నాడు. వదినమ్మకు అన్నవరసయ్యే ఓ దూరపు బంధువు డాక్టరై ఇరాక్ వెళ్ళి ఓపదేళ్ళపాటు వుండి వచ్చాడు. హైద్రాబాదులో లంకంత మేడ కట్టాడు. ఓ పెళ్ళి సందర్భంగా వదినెమ్మ, ఆ అన్నమీద అభిమానంతో, క్రిష్ణయ్యను వెంట బెట్టుకువెళ్ళింది. ఆ అన్న, వదినె, ఈ చెల్లెల్ని కేవలం పల్లెటూరి గబ్బిలాయిగానే చూశారట." అది ముట్టుకోకు. ఇది ముట్టుకోకు... ఆసోఫాలో కూర్చోకు, ఈ పాలరాయిగచ్చుమీద రబ్బరు చెప్పులేకుండా నడవకు...." ఇలా తమ ఐశ్వర్యం అంతస్తు, (కు) సంస్కారం చాటుకున్నారట అడుగడుగునా.... ఇంటికివచ్చి కన్నీళ్ళతో చెప్పుకు చెప్పుకు బాధ పడేది మహాలక్ష్మి ఆరునెలలవరకూ! "రామయ్య! నాఅన్న... వాడొక్కడే డాక్టరు అనుకుంటున్నాడు ప్రపంచంలో....! నువ్వు డాక్టరువు కావాలి. డాక్టరుకావటమే గొప్పకాదనీ.... ఆచదువుకు డబ్బు సంపాయించటం ఒక్కటే ధ్యేయం కాదనీ ఋజువు చెయ్యాలి. వాడి మేడ తాతలాంటి మేడ కట్టించాలి.... అప్పుడు వనిమాలి వాడినీ, మా వదినెను పిల్చుకువచ్చి, నేనూ అంటాను "మా ఇల్లు మైలపడిపోయింది మీరు అడుగెట్టగానే!" అని. నా కలనిజం చేస్తావుకదు! "అంటూ. వదినమ్మ దీక్షో, దీవెనో.... డాక్టరయ్యాడు తను. ఆమె చెప్పిన అమ్మాయి ఆదిలక్ష్మినే పెళ్ళాడాడు. డాక్టరుగా మంచిపేరూ, ప్రాక్టీసు వచ్చింది.... మరోపదేళ్ళలో వదినమ్మ కోరినట్లు పాలరాయి పాలిష్‌తో బ్రహ్మాండమైన మేడ కట్టించాడు. వదినమ్మ చేత్తోనే గృహప్రవేశం చేయించాడు. ఆ పిరికి ఆంజనేయులకి పెళ్ళైంది. అతగాడికి వదినమ్మ సంబంధం చూచింది కానీ, అతగాడా సంబంధం వద్దని, తనకిష్టమైన వెంకమ్మను పెళ్ళి చేసుకొన్నాడు. వాళ్ళకిద్దరు పిల్లలు కూడా కలిగారు. రాఘవయ్య చనిపోయాడు సంవత్సరం క్రితం.

"చాలు నాకిదెంతో తృప్తిగా వుంది. మన పెద్దవాడింత ఇల్లు కట్టాడు." అని తెగమురిసి పోయిందావున్న రెండు రోజులలో....

"పోనీ! నువ్వు, అన్నా ఇక్కడే వుండి వదినమ్మా మాతోబాటుగా!" అన్నాడు రామయ్య.

ఆమె నవ్వింది. "పల్లెటూరికి అలవాటు పడ్డప్రాణం.. బస్తీల్లో వుండలేం లే




నాయినా! గోవుమాలక్ష్మల్ని వొదిలి నేః క్క
షణం వుండలేను. మీఅన్నా వుండః ం."
అంది, నిజమే! అరవై ఆవులు... ౯ మ్యి
దూడ తల్లుల్ని పాలుతీస్తుంది. అ లే
రోజూ తెల్లారేసరికి పెద్దటిఫిన్ కా‹ సర్
పంపుతుంది బస్తీకి. ఆగుమ్మపాలే ‛మ
కుటుంబం అంతాపాలు, పెరుగు, నెః ృగా
కడుపార తాగుతారు, తింటారు.... అ జనే
యులుకీ, ఆంజనేయులు భార్య వెంకట ్మకి
సేద్యంమీద పాడిపశువులమీద అంత[ మ,
వాత్సల్యం లేదు... బస్తీలో మీఅన్న ంత
పెద్దమేడకట్టుకుని సుఖంగా వుండటమే టి?
మనమిక్కడ బురదలో, పేడలో, ‛నా
కష్టాలుపడి, ఇక్కడనుంచి పాలుపెర ంతో
సహా పంపట మెందుకు? మనమూ ఈ స్తి
అమ్మిపారేసి, బస్తీలో పెద్దమేడ క కుని
వుందాం!" అనటం, సాధించటం ః వలె
ట్టింది వెంకమ్మ. ఆమాటలకు తన పి లను
చదివిస్తున్నట్లే ఆంజనేయులు పి ల్ని
స్కూలులో, కాన్వెంటులో వేయించి, కమ
దగ్గరే వుంచుకుని చదివిస్తునా డు

రామయ్య.


"మనం కోరితే ఈ సంపద దురా అంజీ! ఈగోవులు మన సంపద! నీ నీ భార్యకూ చదువు ఉద్యోగాలు లేవ కో! సంపాదించే మార్గాలే లేవా? సేద్యపు ర్చు లు విపరీతమైపోయి, వ్యవసాయం లా సాటి పని కాకుండా పోయింది అది ని మే? అంచేత మరో రెండు జెర్సీ ఆవులనూ ఢిల్లీ గేదలనీ కొను, వాటిని బాగా పోషించి పాలు తీసి, బస్తీ పాల బూతుకి అమ్మితే అ ఓ పెద్ద వ్యాపారమే, డబ్బు సంపా ంచే మార్గమే. నీకిష్టమైతే ఆపని చేద్దాం!" ంది మహాలక్ష్మి. వెంకమ్మ అంతెత్తున ఎ రి పడింది. 'పాలమ్ముకుని బ్రతకమంటా?' అంటూ—


పల్లెటూళ్ళు మారిపోయాయి. కూ ట్లు పెరిగిపోయాయి. దేశమంతా పొగాకు త్తి ల్లాటి "డబ్బు పంటలు" పెట్టడంతో, ి గింజల పైర్లు పోయాయి. పశువులకు త లేదు. ఒక్క పశువును పోషించటం అ ది రైతుకు పెద్ద సమస్యగా మారిపోయింది. ఆవులు కాసే మనుషులు, ఎద్దులు పే మనుషులు, గెదెలుకాచే మనుషులు- ఎవరు లేరు అంత పొగాకు గ్రేడింగ్‌కు పరుగుతీస్తున్నారు. కొత్త కొత్త పొగాకు కంపెనీలు వెలసి... రాత్రికిరాత్రి పరార్తై, ఒక్కరాత్రిలో లక్షాధికారులై ఎక్కడో తేలుతున్నారు కొందరు.... మహాలక్ష్మికి హఠాత్తుగా గుండె జబ్బు వచ్చింది.... ఆమె చివరిశ్వాస ఆగిపోయింది...

రామయ్య కి సంగతీ తెలిసి కారులో గ్రామానికి పరుగెత్తేసరికి, ఆమె నిర్జీవకళే బరం వుంది. రామయ్యకు తన తల్లి చనిపోయిన నాటి దృశ్యంగుర్తొచ్చింది. ఆనాడు ఏడుస్తుండిన తండ్రిని తమ్ముణ్ణి ఓదారుస్తూ, తన కన్నీళ్ళు ఆపుకున్నాడు. ఈనాడు వదినమ్మ మరణంతో గుండె చెదిరిపోయింది. కన్నీళ్ళు రాలేదు. కానీ అర్థంకాని శూన్యం తనలోనూ ఇంట్లోనూ ఆవరించుకున్నట్లైంది. క్రిష్టయ్య మౌనంగా రోదిస్తున్నాడు. అతగాడు తన ఇల్లాలిలో తల్లినీ- భార్య నీ, దైవాన్నీ చూశాడు. ఆమెలేని భావిజీవితాన్ని అతగాడు వూహించుకోలేని స్థితిలోవున్నాడు.

మహాలక్ష్మి చనిపోయాక మరో సంవత్సరంలోనే మనోవ్యాధితో క్రిష్టయ్యా మరణించాడు. ఆంజనేయులు వెంకమ్మ ఆవూరి నుంచి బస్తీకి కాపురం మార్చాలనే పట్టుదలతో వున్నారు. గొవుల్ని అలా భక్తితో వాత్సల్యంతో చూచే మనుషులూ లేరు, పరిసరాల్లో పచ్చిక లేదు. ప్రభుత్వపు కొత్త కొత్త స్కీములతో పశువుల బీళ్ళనీ పొలాలుగా మారి అవి పండటమూలేదు- పచ్చికా లేదు. వెంకమ్మకసలు పాలుపితకాలన్నా, ఆవుపేడ తీసేయ్యాలన్నా, ఆవుని కడగాలన్నా విసుగే. ఆంజనేయులుకి అంతే. తీరితే పేకాడుతాడు. జీతగాళ్ళు పనికి రాకుంటే పశువులకి మేత, నీళ్ళు లాటివి పట్టించుకోడు.... వాళ్ళముగ్గురు పిల్లలూ బస్తీలో రామయ్య దగ్గరే వుంటూ చదువుకుంటున్నారు. రోజూవచ్చే ఆవుపాలు ఆగిపోయాయి. ఒక్కో ఆవుకి ఏదో ఓ తెగులు వస్తుంది తరచూ,

"వెధవ సంత! ఇక నావల్ల మీ మరదలు వల్లా కాదురాఅన్నా మేమూ బస్తీకి వచ్చేస్తున్నాం, మొత్తంగా పొలం అమ్మకం పెట్టేస్తాను" పశువుల్ని అమ్మి పారేస్తాను. పెద్దఇల్లు కట్టించుకుంటాం. ఇక్కడే వుంటాం.... ఆదాయమంటావా? నేను వూరికే కుర్చోనులే. ఏదో ఓ వ్యాపారం పెట్టుకుంటాను, మిలిట్రీ హోటలైతే లాభ సాటిగా వుంటుందంటున్నారు చాలా మంది. మనం చిన్నప్పట్నుంచీ, కోళ్ళలో, గొర్రెల్లో,






మేకల్లో. ఆవుల్లో. గేదెల్లో. ఎద్దుల్లో మెలిగిన వాళ్ళం కాదా? దేని ఖరీదెం . ఏ పశువు మాంసంతో షుమారు ఎన్ని కిలోలు అవుతుందో.... ఎంత మందికి స పో తుందో.... తక్కువ అంచనా వెయ్య లను నే నైతే! అన్నాడు చివరగా. ఒక నిర్ణయానికి వచ్చి. ఆనిర్ణయానికి తిరుగులేదన్నట్లు ధ్వనించిందా కంఠస్వరం"

పశువుని దాని మాంసాన్నీ, తోలున్నీ, ఖరీదు కట్టే మనిషి దగ్గర వుంచితే ఎంత ఆరోగ్యంగా వుండగలదో అర్థమైంది రామయ్యకు.

"ఆవుల్ని పంచేద్దాం .... ఒకటొకటిగా అమ్మాలి గదా? మంచిధర రావాలి. ఎన్ని చూసి ఆవులూ వున్నాయి కదా?" అన్నాడు రామయ్య. ఆ ఆవులకయ్యే పోషణ. పల్లెటూరి కుటుంబ పోషణ తనే భరించ గలనని చెప్పదలచాడు.

ఆంజనేయులు చిరాగ్గా అన్నాడు "నేను చదువుకున్న వాణ్ణి కాకపోయినా నేనూ అన్నివిషయాలు తెలిసిన వాణ్ణేరా అన్నా!

చూసి ఆవులను సేద్యానికి ఎద్దల్లా కాడికి కట్టి దున్నొచ్చని అదేదో దేశం వాళ్ళు ప్రయోగాత్మకంగా నిరూపించారట కదా? మన చూడి ఆవుల్నీ అలా కొంటారేమో ఎవరేనా?"

రామయ్యకు శరీరం రోమాంచితం అయిందొక్కసారిగా. చూడి ఆవుల్ని కాడి కట్టి దున్నించటం... వాళ్ళెవరో రాశారు నిజమే! ఇదెంతటి మానవత్వం? పశువుని ఓ ప్రాణంలాచూ లేదని వాళ్ళుఅనగల మాట.

ఈ మాట వినివుంటే, వదినమ్మ ఎంత బాధపడేదో! "గోవు మాలక్ష్మి" ఆమె దృష్టిలో దేవత.!

"ఒద్దొద్దు మామూలుగా ఆవుకొచ్చే ధర రానీ! అమ్ముదాం!" అన్నాడు కంగారుగా.

మళ్ళి చిరాకు పడ్డాడు ఆంజనేయులు. "ధరలిక రావు. ఏకాడికో ఓకాడికి మనమే అమ్మేయ్యాలి మొత్తంమీద. అలాటి బేర గాళ్ళు వస్తున్నారు. లారీలో వేసుక వెళ్ళిపో తారు. మనకి ఒక్కసారిగా డబ్బులు చేతిలో పడతాయి పీటి పీడా వదులుతుంది. నువ్వొ

ద్దంటావు నాకు తెల్సు. కానీ నీకేం? నువ్వి క్కడ సుఖంగావుంటావు. ఆ వెధవగొడ్లతో యాతనపడాల్సింది నేనూ, నీ మరదలూ.."

చివరిమాటలకు జవాబేం చెప్పాలో తోచ లేదు రామయ్యకి. ఇక్కడా సుఖం రాసులు పోసిలేదనీ, కష్టపడితేనే డబ్బులొస్తాయనీ, ఈ తమ్ముడికీ, ఆ మరదలికీ ఎవరు చెప్ప గలరు?

ఆరునెలల్లో ఒకటొకటిగా ఎద్దులనీ, గేదె లనీ, దున్నలనీ అమ్మేశాడు ఆంజనేయులు. భూములనీ అమ్మేశాడు. ఇక మిగిలిందల్లా పల్లెటూళ్ళో ఇల్లూ, ఆవులూ! ఓ మనిషిని ఆవులకి కాస్తంత మేత-నీళ్ళు చూడమని, ఆంజనేయులు బస్తీకి కాపురం తరలించే శాడు... ఇంటికీ మిలటరీ హోటల్‌కీ పనికి వచ్చేలా ఇల్లు కట్టిస్తున్నాడు. ప్రస్తుతం అందరూ రామయ్య ఇంట్లోనే వున్నారు.

"సార్! చాలా సేపట్నుంచీ పేషెంట్లు చూస్తున్నారు. ఇంకా మీరు మన డిస్పెన్సరీ రూముల్లో వున్న పేషెంట్లని చూడటమూ కాలేదు. ఎవరోముఖ్యులు మీకోసంవచ్చారు."

ఉలిక్కిపడ్డాడు రామారావు. గతం చెదిరి పోయింది. వర్తమానం స్పష్టంగా కనిపి స్తోంది. సోఫాలో సర్దుకుకూర్చున్నాడు క్షణకాలం. విజిటింగ్‌కార్డు ఇచ్చాడు కాంపౌ డరు. చూశాడు.

"పశు సంవర్థక వారోత్సవాలు" రేపు ప్రారంభిస్తారట రేపు సాయంత్రం బ్రహ్మాండమైన బహిరంగ సభ వుందిట. పాడిపరిశ్రమ శాఖ మంత్రిగారొస్తారట... రేపు తమరు సభలో ఉపన్యాసం ఇవ్వాలిట, అడిగి ఒప్పించటానికొచ్చారు." అన్నాడు కాంపౌండర్ మళ్ళీ.

"పద వస్తున్నా!" అన్నాడు మేడదిగి వచ్చాడు. అందర్నీ విష్‌చేసాడు.


"మీరు పశువులమధ్య పెరిగారు. మీకు పశువులంటే చాలా అభిమానం. మీరు ఉప న్యాసం ఇస్తే, సూచనలిస్తే చక్కగా వుం టుంది. తప్పక అంగీకరించాలి..." అన్నారా వచ్చిన ప్రముఖులు.


"పాడి పశువులు కేవలం చక్కని ఉప న్యాసాలకూ, ఉదాహరణలకూ, పశుసంవ ర్థక ఉత్సవాలకూ పరిమితమై పోయాయనీ చెప్పమంటారా?" అన్నాడు రానినవ్వుతెచ్చు కుంటూ,

"బాబోయ్! అలా చెప్పకండి..." అన్నారు వాళ్ళు నవ్వుతూ. ఎలాగైతేనేం ఉపన్యసించటానికి ఒప్పించి మరీవెళ్ళారు.

ο ο ο

తెల్లవారుఝామునే గ్రామం చేరుకున్నాడు






రామారావు కారులో ఆ సరికే లారీ రెడీగా వుంది. రంగయ్యే హడావుడి పడుతున్నాడు. లారీలో ఆవుల్ని ఎక్కించేందుకు పదిమంది మనుషులొచ్చారు అతగాడి అనుచరులు. ఏటవాలుగా పెద్దచెక్కబల్ల అమర్చారు. ఒకొక్క ఆవునీ తాడుతో లాక్కొని వస్తుంటే అవి మొరాయిస్తున్నాయి. చెక్కబల్లను భయంగా చూస్తున్నాయి. ఎక్కటానికి హైరానా పడుతున్నాయి.... లారీ బాడీలో నిల్చుని నలుగురు ఆవుని పైకి లాగుతుంటే, ముగ్గురు వెనకనుంచి తోసేస్తున్నారు.

"జాగ్రత్త కాళ్ళు విరుగుతాయి అలా మోటుగా లాగితే!" అన్నాడు రామారావు. ఆ ఘోష చూడలేకుండావున్నాడు.

లారీ బాడీతో నిల్చుని వున్నవాడొకడు వికృతంగా నవ్వాడు.

"మూడురోజులు లారీలో అట్లాగే నిల్చోవాలివన్నీ. ఒకదానికొకటి ఊపిరాడ సందు లేకుండా. లారీ బయల్దేరినప్పట్నుంచీ, భయపడి కాళ్ళు విరగదొక్కుకుంటాయి వెధవ్వి. అప్పుడయినా విరగొచ్చు కాళ్ళు. లేదూ 'అక్కడ' దింపేటప్పుడయినా విరగొచ్చు కాళ్ళు. కొమ్ములూ... ఏం విరిగినా, ధర తగ్గించరులెండి. మొత్తంగా రేటు రేటే!"

రామారావు మాట్లాడలేదు. తమ ఆవులతోబాటు ఊళ్లో మరికొందరునీ మరోలారీకీ ఈ లారికి ఎక్కించారు. లారీలు బయల్దేరాయి. వుట్టిబుద్దెరిగాక రైతుఇంటికొట్టాంలో. తప్పితే పొలంలో తిరగాడటం తప్ప, మరో ప్రపంచం తెలీక ఆ ఆవులు, కదులుతున్న లారీ వేగానికి, శబ్దానికి, ఇరుకుగా వున్న ఆ లారీబాడీలో ఒకదానిమీదొకటిగా నిల్చుని కట్టివేయబడి, హింస పడుతున్నాయి. భయంతో బాధతో "అంబా" అంటూ అరుస్తున్నాయి.... లారీ వెనకాలే వచ్చిందికారు. బస్తీ చేరుకుంది.

ఇంటిముందు ఓ పదినిముషాలు ఆపించాడు. ఇది ఆంజనేయులు రంగయ్యకిచ్చిన సూచనకూడా. ఆవుల్ని లెక్కబెట్టాడు ఆంజనేయులు. డబ్బు లెక్కకట్టి ఇచ్చేశాడు రంగయ్య. వాళ్ళిద్దరి మధ్యా వున్న లావాదేవీ అదొక్కటే.

ఆదిలక్ష్మిని పిల్చుకువచ్చాడు రామారావు

"చివరిసారిగా చూస్తావు ఆవుల్ని రా! "గోవుమాలక్ష్మి" అనేది వదినమ్మ. పసుపు కుంకుమ చల్లి దణ్ణం పెట్టుకో!" అన్నాడు రామారావు. తల్లి చనిపోయినప్పుడు రాని కన్నీళ్ళు, వదినమ్మ నిర్జీవకళేబరం చూస్తూ రాకుండా లోపలే సుళ్ళుతిరిగిన కన్నీళ్ళు, ధారగా పైకి ఉబికాయి. కంఠం రుద్ధమయింది.

పసుపు కుంకుమతెచ్చి లారీలోకి చల్లింది ఆదిలక్ష్మి! భక్తిగా దణ్ణం పెట్టుకుంది.

"నువ్వు దిగులు పడకు మామా! ఏ ఊరికి తోలుకెళతారో తెలుసుగా. మనం వీలు చూచుకుని, ఆ రైతు ఇంటికెళ్ళి చూచొద్దాంలే ఓసారి!" అంది ఆదిలక్ష్మి భర్త కన్నీళ్ళు చూచి, ఓదారుస్తున్నట్లు.

అంతటి దిగుల్లోనూ నవ్వొచ్చిందామె అమాయకత్వానికి.... ఏ రైతో కొనుక్కొని పోషించుకుంటాడను కుంటోంది గోవుల్ని! ఈ గోవులన్నీ అతి తక్కువధరకు 'కబేళా'కు తరలించబడుతున్నాయని ఈ అమాయకురాలికింకా తెలియలేదు.... ఈనాడీదేశంలో మారుమూల పల్లెలన్నిటినుంచీ, ఎన్నోవేల పశువులు... అతి చౌకలో ఇలాగే లారీలలో కేవలం మనుషుల విలాసానికీ... మాంసం కొరకూ... తయారై తరలించబడుతున్నా ఈమెకు తెలియజెప్పటం ఎందుకు? ఒకనాడు ఈ పశువులే గొప్ప సంపదగావుండేవి రైతులకి. ఈనాడవే తలబరువై పోయాయి.

పండని పొలాలు... గిట్టుబాటుగాని ధరలు... అంతటానిండిన రాజకీయకల్మశం.... పశువు పోషణ తలకుమించిన భారం అనిపించి రైతులు, నిజంగా పశువుల్ని ప్రేమించే వ్యక్తులు నిస్పృహ చెందే పరిస్థితులు.... ఇవన్నీ మారేదెప్పుడు?

పశు సంవర్ధక వారాలు, ఉత్సవాలు, ఉపన్యాసాలూ ఇదో అద్భుతగారడీ! అసలు విషయం తనబోటి అనుభవజ్ఞులకు తెలుసు..

"అంబా" లారీ కదలబోతూ "గిర్" శబ్దంకాగానే, భయంతో అరిచాయి ఆవులు.

"మిమ్మల్ని నేను స్వయంగా చూచుకోలేను, కన్నతల్లిలాటి వదినమ్మచనిపోయింది నా వృత్తి, నా సంపాదన, నా పిల్లల చదువులు, ఈనాటి జీవనపోటీ పరుగుపందేనికి వాళ్ళని తర్ఫీదు చేయటం.... లాటిపనుల్లో నేను మీ బాధ్యత స్వీకరించలేను. ఆంజనేయులు వెంకమ్మలకా ఉత్సాహం లేదు. వాళ్ళ పిల్లల చదువుల బాధ్యత, వాళ్ళ కుటుంబపోషణభారం అంతా నే వహించినా వాళ్ళెత్తు ధనంరాసి పోసిచ్చినా వాళ్ళు మిమ్మల్ని "మాంసంకూర" గానే చూడగలరు తప్ప "మహాలక్ష్మల్లా" భావించలేరు. చాలీచాలని మేత, జీతగాడు వేసీ, వెయ్యకా నీళ్ళు తాగించకా, అనుక్షణం చంపుతుంటే, దిన దినగండంగా మీరు బతకరు. చావలేరు జీవచ్ఛవాల్లా మిగిలిపోతారు జీవితమంతా చస్తూ...

వెళ్ళిరండి.... ఈ మూడు రోజులూ లారీలో చివరి నరకయాతన అనుభవిస్తారు పాపం.... తర్వాత... తర్వాత మీకు ముక్తి జీవన్ముక్తి. ఈ పరిస్థితుల్లో ఆ మరణమే మీకు మేలు....

"గోవు మాలక్ష్మికి కోటిదణ్ణాలు...." చివరిసారిగా నమస్కరిస్తున్నాను.... మీలో వదినమ్మ కనిపిస్తోంది..."

రామారావు హృదయం అలా ఆక్రోశిస్తోంది. లారీ కనుమరుగైపోయింది.... ●

ఓ పెద్దమనిషి బాపూతో

"మీరు వారపత్రికల్లో సీరియ ్రకు బొమ్మలు గీస్తూంటారు కదా! ఒకో బొమ్మకు ఎంత తీసుకుంటారు?"

"వంద రూపాయలు"

"అబ్బ! ఒక్క బొమ్మ ీసిందుకు వంద రూపాయలే! ఆశ్చర్యంగా అడిగాడతను

"అబ్బే! గీసినందుక్కాదు! సీరియల్ చదివినందుకు..." ●